
MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 355 | శుక్రవారం 21 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# 3 నెలలకోసారి సామూహిక గృహ ప్రవేశాలు

## వచ్చే ఉగాదికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు



- గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిచిన బిల్లులు మంజూరయ్యేలా కేంద్రంతో మాట్లాడండి
- గృహ నిర్మాణ శాఖ సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి**

మూడు నెలలకోసారి సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టిడ్కో, గహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..బఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లను పూర్తి చేసి...

- మిగతా3లో





## ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు

- కర్ణాటక సీఎం మార్పు అంశం...
- కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్
- గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు

# 'రైతన్నా- మీకోసం'లో నేనూ పాల్గొంటా!



- సీఎం చంద్రబాబు వెల్లడి
- అరటికి మార్కెటింగ్ కల్పించాలని అధికారులకు ఆదేశాలు
- వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశం
- ఆర్ ఎస్ కే పరిధిలోని ప్రతీ రైతు ఇంటికీ ముఖ్యమంత్రి లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచ సూత్రాలను కూడా వివరించి చెప్పాలి

**అమరావతి**

రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆన్ లైన్ లో పాల్గొన్నారు, వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ నెల 24 నుంచి 29 తేదీ వరకూ అలాగే

- మిగతా3లో



### ఏపీ సీఎస్ విజయానంద్

## సర్వీసు 3నెలలు పొడిగింపు?

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సర్వీసు పొడిగించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆయన పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుండగా.. మరో 3 నెలలు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆయన 2026 ఫిబ్రవరి వరకు సీఎస్‌గా కొనసాగనున్నారు. అనంతరం స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పించనున్నట్టు సమాచారం. 2026 మే నెలతో సాయిప్రసాద్ పదవీకాలం ముగియనుంది. ఆ తర్వాత కూడా సీఎస్‌గా అయన్నే ప్రభుత్వం కొనసాగించనుంది. ఈమేరకు ఇద్దరు అధికారులకు ప్రభుత్వ పెద్దల నుంచి సమాచారం అందినట్టు తెలుస్తోంది.

### ఫిష్ ఆంధ్రా పేరిట

## పైసలు దోచేశారు

- జగన్ అండ్ కోపై మంత్రి అచ్చెన్న ఫైర్
- ఫిష్ ఆంధ్రా అని పేరు పెట్టి గత జగన్ ప్రభుత్వం మొత్తం డబ్బులను దోచుకుంది
- గత ప్రభుత్వం మత్స్యకారులకు కనీసం డీజిల్ సబ్సిడీ కూడా ఇవ్వలేదు
- ఏపీలో సుదీర్ఘమైన 1,100 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది




**శ్రీకాకుళం**

గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను మోసం చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపణలు చేశారు. ఫిష్ ఆంధ్రా అని పేరు పెట్టి గత జగన్ ప్రభుత్వం మొత్తం డబ్బులను దోచుకుందని విమర్శలు

- మిగతా3లో

## చొరబాటుదారులకు కొన్ని పార్టీల అండ..

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి
- చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం
- ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉంది



## ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం

- సేలం ర్యాలీకి అనుమతి ఇవ్వని పోలీసులు
- ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేం
- భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి



## తేజస్ యుద్ధ విమానం క్రాష్

- పైలట్ మృతి చెందినట్టు ప్రకటించిన ఐఏఎఫ్
- దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన తేజస్ యుద్ధ విమానం
- ప్రదర్శన ఇస్తుండగా జరిగిన ప్రమాదంలో పైలట్ మృతి
- ఘటనను అధికారికంగా ధ్రువీకరించిన భారత వాయుసేన
- ప్రమాద కారణాలపై విచారణకు ఆదేశం
- తేజస్ విమానానికి ఇది రెండో ప్రమాదం



# బోర్డర్స్‌లో అడగడుగునా నిఘా

**విజయనగరం :** .ఆంధ్రా-ఒడిశా బోర్డర్.. షార్ట్‌కట్‌లో ఏవోబీ. ఈ ప్రాంతంలో మావోయిస్ట్‌ల కదలికలు..గత చరిత్ర అని ఇంతవరకూ భావించారు ఏపీ పోలీసులు. అయితే వరుసగా రెండు రోజులు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లు.. పోలీసుల ఆలోచనను మార్చేశాయి. దీంతో ఏవోబీలో ఇకపై నో మోర్ గేమ్స్ అంటూ వేట మొదలుపెట్టారు.వరుస ఎన్‌కౌంటర్లు.. మావోయిస్ట్ అగ్రనేతల కదలికలతో యా:లో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. రెండు రోజుల పాటు జరిగిన ఎదురు కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మవోయిస్ట్‌లు హతం కాగా.. మరునాడు బుధవారం ఉదయం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో టెక్ శంకర్‌తో పాటు మరో ఆరుగురు మావోయిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఏపీలోని వివిధ జిల్లాల్లో తలదాచుకున్న మరో 50 మంది మావోయిస్టులు పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఏపీలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. ఏవోబీని షెల్టర్‌జోన్‌గా మార్చుకోవడానికి మావోయిస్టుల ప్రయత్నిస్తున్నారని.. అందుకోసం ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిని రిక్రూట్‌మెంట్ చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు.ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఏపీలోకి తరలిరావడంతో పోలీసుల నిఘా ఒక్కసారిగా పెరిగింది. ఏవోబీతోపాటు తూర్పు గోదావరి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాల్లో భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లోనూ మావోయిస్టులు ఉన్నారేమోనన్న అనుమానంతో హైఅలర్ట్ ప్రకటించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీవైపు




మావోయిస్ట్‌లు చొరబడకుండా పటిష్ట నిఘా వేసినట్టు పోలీస్ అధికారులు చెబుతున్నారు.2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయాలన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాలతో 2024 జనవరి నుంచి దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' మొదలైంది. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. 2014లో 126 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా.. 2024 నాటికి 38 జిల్లాలకు తగ్గిపోయింది. ఆ తర్వాత ఏడాదిన్నర వ్యవధిలోనే చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుక్మా, జార్ఖండ్‌లోని వెస్ట్‌సింగ్ భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలకు మాత్రమే మావోయిస్టు పార్టీ పరిమితమైంది. దీంతో ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్న మావోయిస్టులు.. సేఫ్‌జోన్ కోసం పట్టణాలు, నగరాల బాట పట్టారు. ఈ క్రమంలో అలెర్ట్ అయిన ఏపీ పోలీసులు.. మావోయిస్ట్‌లకు బోర్డర్‌లోనే నోఎంట్రీ బోర్డు పెడుతున్నారు

# కేడర్ లో కుమ్ములాటలు

**తిరుపతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అమలు చేయడంపై దృష్టి సారిస్తుంటే.. నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్లు కొట్టుకుంటున్నారు. అనేక నియోజకవర్గాల్లో టీడీపీలో గ్రూపులు బయలుదేరాయి. కొత్తగా చేరిన వారికి, పాతగా వచ్చిన వారికి మధ్య గ్యాప్ ఏర్పడింది. ఎన్నికయిన ఎమ్మెల్యేల తప్పిదం కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన కొందరికే కాంట్రాక్టు పనులతో పాటు నామినేటెడ్ పదవులను ఇస్తుండటంతో ఇక దక్కని వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని భావించినా అది సాధ్యం కావడం లేదు. మత్రి నారా లోకేశ్ కు ఈ విషయం చెప్పాలనుకున్నా అందుకు సమయం చిక్కడం లేదు..దీంతో అనేక నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. పార్టీ అగ్ర నాయకత్వం తప్పిదం లేకపోయినా స్థానిక నాయకత్వం కారణంగానే ఇటువంటి తప్పిదాలు, విభేదాలు ఎక్కువవుతున్నాయని తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలే సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. నియోజకవర్గంలో తాము పడుతున్న ఇబ్బందులు పార్టీ హైకమాండ్ దృష్టికి వెళతాయని వారు సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు. దీంతో పార్టీ పరువు రోడ్డున పడుతుంది. అంతే కాదు.. సోషల్ మీడియాలో పడుతున్న వాటిని మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం కూడా చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ్లడం లేదన్న ఆరోపణలు కూడా చేస్తున్నారు. అసంతృప్తిని కప్పి ఉంచితే అది ఎన్నికల సమయానికి బయటపడుతుందన్న భావన టీడీపీ అభిమానుల్లో వ్యక్తమవుతుంది. తాజాగా సత్యవేడు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను ఆ పార్టీ కార్యకర్త నూతలపాటి హరిప్రసాద్ చౌదరి చేసిన పోస్టు వైరల్ గా మారింది. అతని పోస్టును చూసి చాలా మంది



కార్యకర్తలు తమ నియోజకవర్గంలోనూ ఇంతేనని కామెంట్స్ పెడుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. సత్యవేడు ఎమ్మెల్యేగా ఆదిమూలం ఉన్నప్పటికీ అక్కడ హేమలత, గంగాప్రసాద్, నరసింహయాదవ్, మునస్వామియాదవ్, పద్మరాజు నాటి తిరుగుబాటు అభ్యర్థి చెరుకురసం రమేష్ బాబులు పార్టీలో పనిచేసిన వారికి అన్యాయం చేస్తున్నారని హరిప్రసాద్ చౌదరి ఆరోపించారు. పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా అధిష్టానం నిర్ణయించిన శంకర్ రెడ్డి టీడీపీ ఓటమి కోసం పనిచేసిన వారిని పక్కన కూర్చొని పెట్టుకొని వారికి ప్రాధాన్యం ఇస్తూన్నారన్నారు. దీంతో పార్టీ కోసం నిజంగా కష్టపడ్డ నాయకుల్లో కష్టాలు అంతర్మధనం ప్రారంభమై తిరిగి గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయనిచెప్పారు. ఇదే పరిస్థితి అనేక నియోజకవర్గాల్లో నెలకొందని అనేక మంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# కొడాలి, వల్లభనేనిలకు స్మూత్ వార్నింగ్

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ఎదురుగా చూస్తుంటే బలమైన కూటమి. ఆపై కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంది. మొన్ననే బీహార్ ఎన్నికల ఫలితాలతో ఎన్డీఏ దూకుడుగా ఉంది. భవిష్యత్తులో ఏపీలో అటువంటి ఫలితాలు వస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో తాను జాగ్రత్త పడకపోతే వచ్చే ఇబ్బందులు జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి 175 నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన నియోజకవర్గాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయితే అక్కడ ఏమంత పరిస్థితి బాగాలేదని తెలుసుకొని జగన్మోహన్ రెడ్డి ఆశ్చర్యానికి గురయ్యారట. ఓ 20 మంది నియోజకవర్గ ఇన్చార్జిలు పార్టీకి అందుబాటులో లేరని గుర్తించారట. వారందరినీ తాడేపల్లికి పిలిపించి పార్టీలో ఉంటారా? నియోజకవర్గ బాధ్యతలు చూస్తారా? లేకుంటే ప్రత్యామ్నాయం చూసుకోమంటారా? అని అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో జగన్మోహన్ రెడ్డికి అత్యంత ఇష్టమైన ఇద్దరు నేతలు ఉండడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది.కొద్దిరోజులుగా మాజీ మంత్రి కొడాలి నానిగుడివాడ నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయన దారుణ పరాజయం చవిచూశారు. ఊహించని ఓటమి పొందారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి కొడాలి నాని కనిపించడం మానేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ కు పరిమితం అయ్యారు. గుండెపోటు రావడంతో ఆయన బొంబాయి లోని పేరు మోసిన ఆసుపత్రిలో చికిత్స పొందారు. అటు నుంచి హైదరాబాద్ వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. కానీ గుడివాడలో మాత్రం యాక్టివ్ కావడం లేదు. కేసుల భయంతోనే కొడాలి నాని నియోజకవర్గానికి దూరంగా



ఉన్నారన్న టాక్ ఉంది. మూడు నెలల తర్వాత యాక్టివ్ అవుతానని చాలా రోజుల కిందట చెప్పారు నాని. ఇప్పుడు పార్టీ కార్యక్రమాలు సైతం గుడివాడలో నిర్వహించడం లేదు. దీనిపైనే జగన్మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే జగన్ ప్రశ్నించేసరికి కొడాలి నాని షాక్ కు గురైనట్లు సమాచారం.ఇక వల్లభనేని వంశీసైతం జగన్మోహన్ రెడ్డి పిలిచిన 20 మంది నేతల్లో ఒకరు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వల్లభనేని వంశీ పై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. చాలా రోజులపాటు వంశీ రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. జైల్లో ఉన్నప్పుడే తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత గన్నవరంలో యాక్టివ్ అవుతానని చెప్పారు. అయితే కాలం గడుస్తున్నా.. వల్లభనేని వంశీ మాత్రం గన్నవరంలో క్రియాశీలకం కావడం లేదు. అక్కడ పార్టీ కార్యక్రమాలు కూడా జరగడం లేదు. దీంతో జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్టివ్ కాకుంటే ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని చూసుకుంటానని కూడా హెచ్చరించారట. ఈ పరిణామాన్ని ఊహించని వల్లభనేని వంశీ ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారట.అయితే జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని సమర్థించే క్రమంలో కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు. ముఖ్యంగా చంద్రబాబుతో పాటు ఆయన కుమారుడు లోకేష్ విషయంలో ఈ ఇద్దరు నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలు మామూలుగా ఉండేవి కాదు. అయితే ఈ వ్యాఖ్యలే ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పలుచన చేశాయి. వీరి విషయంలో జగన్మోహన్ రెడ్డికి కూడా అనేక రకాల అభ్యంతరాలు ఉన్నాయి. ఇప్పుడు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండడంతో వీరిద్దరికీ షాక్ ఇచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## 3 నెలలకోసారి సామూహిక గృహ ప్రవేశాలు

-మొదటిపేజీ తరువాయి

సామూహిక గహప్రవేశాలు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు...రానున్న మూడేళ్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. రానున్న మూడేళ్ల కాలంలో 17 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని టిడ్కో, గహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గహప్రవేశాలు చేపట్టాలని స్పష్టం చేశారు. 'హసింగ్ ఫర్ ఆల్ అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఈ హామీని నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లల్లో సామూహిక గహ ప్రవేశాలు నిర్వహించాం. ఇది ఇక్కడితో ఆగకూడదు... మరింత వేగంగా వెళ్లాలి. ఇప్పటి నుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారుగా 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందులో ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తై గహప్రవేశాలు చేసుకున్నాం. ఇక మిగిలిన 17 లక్షల ఇళ్లు వచ్చే మూడేళ్లల్లో పూర్తి అవ్వాలి. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గహప్రవేశాల కార్యక్రమం చేపట్టాలి. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గహ ప్రవేశాలు జరగాలి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగులు అందరూ బాధ్యతగా తీసుకోవాలి. త్వరలో టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరితోనూ సమీక్ష చేస్తాను" అని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీ హౌసింగ్ ఫర్ ఆల్. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు... జాప్యం చేయకూడదు. ప్రస్తుతం గుర్తించిన లబ్దిదారులే కాకుండా...ఇంకా అర్హులైన వారిని గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు సర్వే చేస్తున్నాం. ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి. అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్దం చేయాలి.. ఇలా రూపొందించిన జాబితాను గ్రామాల వారీగా ప్రదర్శించాలి. ప్రజలు తప్తి చెందితేనే నాకు సంతప్తి. గహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలం ఇవ్వండి. అలాగే తమకు స్థలాలు ఉన్నాయని లబ్దిదారులు చెబితే... వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అప్డేట్ ఆన్ లైన్లో ఉండేలా చూడాలి. ఇక ఉమ్మడి కుటుంబాలను ప్రొత్సహించే విధంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చూడాలి. పీఎంఏవై 1.0 హౌసింగ్ స్కీములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీటీజీ వంటి సామాజిక వర్గాలకు అదనంగా చెల్లిపులు జరుపుతున్నాం. ఇప్పుడు ముస్లిం మైనార్టీలకూ అదనంగా రూ. 50 వేలు చెల్లిస్తాం. దీని కోసం 18 వేల ముస్లిం మైనార్టీల లబ్దిదారులకు రూ.90 కోట్లు అవసరమవుతాయి. మనం ఆయా వర్గాలకు చేకూరుస్తోన్న అదనపు సాయాన్ని వారికి వివరించాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గత ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా 2014%-%2019 మధ్య చేపట్టిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించిన కొందరు లబ్దిదారులకు బిల్లులు రాకుండా చేసింది. దీని వల్ల రూ.920 కోట్ల మేర బిల్లులు పెండింగులో పడ్డాయి. ఈ బిల్లులను మళ్లీ రప్పించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపండి. ఆ బిల్లుల్ని గత ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకుందో వివరించండి. 2014%-%19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం ఇదే తరహాలో ఆపేసింది. అయితే ఆ బిల్లులను మళ్లీ స్ట్రీమ్ లైనులో పెట్టి బిల్లుల వచ్చేలా చేశాం. అదే తరహాలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించి పెండింగు బిల్లులను రప్పించేలా కషి చేయండి" అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో 2014%-%19 మధ్య 8 లక్షల గహాలు, 2019%-%24 మధ్య 5.80 లక్షల ఇళ్లను నాటి ప్రభుత్వం నిర్మించినట్టు అధికారులు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'రైతన్నా- మీకోసం'లో నేనూ పాల్గొంటా!

-మొదటిపేజీ తరువాయి

డిసెంబరు 3 తేదీన నిర్వహించనున్న రైతన్నా -మీ కోసం కార్యక్రమంలో తానూ పాల్గొంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్ ఎస్ కే పరిధిలోని ప్రతీ రైతు ఇంటికీ ముఖ్యమంత్రి లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచ సూత్రాలను కూడా వివరించి చెప్పాలని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ లో అత్యుత్తమ సాగు విధానాలు పాటించేలా చైతన్యం కలిగించాలని నిర్దేశించారు. నీటి భద్రత లో భాగంగా భూగర్భజలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వల వివరాలతో పాటు సమర్థ నీటి నిర్వహణ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్ లో భాగంగా వాణిజ్య, అంతర ప్రత్యామ్నాయ పంటలు, ప్రకతి సేద్యం గురించి చెప్పాలన్నారు. అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, శాటిలైట్ టెక్నాలజీ లాంటి అంశాలు ఉండాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో భాగంగా వాల్యూ అడిషన్, ఎఫ్ పీఓలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రాడెక్టు పర్ఫెక్షన్, ప్యాకింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరలు, పీఎం కిసాన్, ఇన్ పుట్ సబ్సీడీ, రైతు బజార్లు మార్కెటింగ్ వివరాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ తయారు చేసిన ఫార్మర్ యాప్ ను ప్రతీ రైతుకూ చేరువ చేయాలని సీఎం సూచించారు. యాప్ ద్వారా వ్యవసాయ భూమి, పంట సాగు వివరాలు, వాతావరణ సలహాలు, తెగుళ్లకు సంబంధించిన హెచ్చరికలు, మార్కెట్ ధరలు, భూసార పరీక్షలు, మార్కెట్ ఇంటెలిజెన్స్ లాంటి వివరాలను అందించాలన్నారు. రియల్ టైమ్ లో సమాచారం అందితేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని సీఎం అన్నారు. క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, అక్వా కల్చర్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందిస్తున్నారని సీఎం కొనియాడారు. రైతన్నా%-% మీకోసం కార్యక్రమాన్ని రైతుల వద్దకు తీసుకెళ్లటంలో వారంతా ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు. అరటి ధర పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అనంతపురం, కడప, నంద్యాల జిల్లాల్లో 40 వేల హెక్టార్లలో అరటి సాగు అయ్యిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరగటం, వర్షాల కారణంగా ఎగుమతి వెరైటీ దెబ్బతినటంతో ధరలు పడిపోయాయని తెలిపారు. దీనిపై స్పందించిన అరటి రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని ఆదేశించారు. అలాగే మార్కెటింగ్ కల్పించాలని సూచించారు. పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యాన ఉత్పత్తులను జల రవాణా, రైలు రవాణాతో పాటు అవసరమైతే ఎయిర్ కార్గో ద్వారా రవాణా చేసేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల పై కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసినా రైతులు ఇబ్బందులు ఎదుర్కోవటంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పత్తి రైతులు నష్టపోవడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## ఫిష్ ఆంధ్రా పేరిట పైసలు దోచేశారు..

-మొదటిపేజీ తరువాయి

చేశారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు కనీసం డీజిల్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో మంత్రి అచ్చెన్న పర్యటించారు. ఈ నేపథ్యంలో మత్స్యకార దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులందకీ కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు తరఫున శు భాకాంక్షలు తెలిపారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

ఏపీలో సుదీర్ఘమైన 1,100 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని.. అందులో శ్రీకాకుళం జిల్లాకు 193 కిలోమీటర్ల తీరం ఉందని వివరించారు. టీడీపీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు అయిందని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు టీడీపీ మత్స్యకారులకు అండగా ఉందని తెలిపారు. ఏపీలో మత్స్యకారులకు పెద్దపీట వేసింది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. 50 సంవత్సరాలకే వారికి పింఛన్ ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమని గుర్తుచేశారు. ఏ తుఫాన్ వచ్చినా మత్స్యకారులకు 50 కేజీల ఉచిత బియ్యం ఇస్తున్నామని వివరించారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

గత ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులకు చేసిందేమీ లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి మత్స్యకారులకు వలలు, బోట్లకి సబ్సిడీ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. సీ కోస్ట్ అంతా సోలార్ విద్యుత్ స్తంభాలు వేయించామని అన్నారు. మూలపేటలో పోర్టు తయారవుతుందని.. బుడగట్లపాలెంలో జట్టీ ఏర్పాటు చేస్తామని వివరించారు. మంచినీళ్లపేటలో ఫిష్ ల్యాండ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి రిక్వెస్ట్ పెట్టామని.. మత్స్యకారులంతా తమ కుటుంబసభ్యులుగా భావిస్తున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# పుస్తక పఠనంతోనే మెరుగైన భవిత

## - ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

**అంకుశం న్యూస్ తిరుపతి, నవంబర్ 21 :** నిరంతర పుస్తక పఠనంతోనే మెరుగైన భవిత సాధ్యమని ప్రముఖ సాహితీవేత్త, ఏపీ గ్రంథాలయ పరిషత్ సభ్యులు డాక్టర్ రాసాని వెంకట్రామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక అన్నమయ్య సర్కిల్లోని తిరుపతి గ్రేడ్- 1 గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి జె. శివప్రసాద్ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు, విద్యార్థిని, విధ్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు డా. రాసాని వెంకట్రామయ్య, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.వి.యస్.యస్. శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. రాసాని వెంకట్రామయ్య మాట్లాడుతూ, పుస్తక పఠనంతోనే మెరుగైన భవిత సాధ్యమన్నారు. కవులు, రచయితలు అనధికారిక శాసనకర్తలన్నారు. పౌర గ్రంథాలయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తకాలు మంచి ఆలోచనలను పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. యువశక్తిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి సాహిత్యమే మంచి సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. జ్ఞాన సంపదను పెంచుకోవడానికి మాత్రమే సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. పోటీ పరీక్షలలో విజయం





సాధించేందుకు గ్రంథాలయాలు అభ్యర్థులను తీర్చి దిద్దుతాయన్నారు. ప్రతి రోజు గ్రంథాలయాన్ని సందర్శించే వారి జీవితంలో పెనుమార్పులు సాధ్యమన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.వి.యస్.యస్. శర్మ మాట్లాడుతూ, పుస్తక పఠనం జీవితాన్ని సంస్కరిస్తుందన్నారు. విజేతల ఆత్మకథలు పాఠకులకు స్ఫూర్తి నింపుతాయన్నారు. "చదవడం నా కిష్టం" అనే కార్యక్రమాన్ని జిల్లా లోని అన్ని గ్రంథాలయాల్లో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. గ్రంథాలయలు మన జీవన గమనానికి బృందావనాలని, విజ్ఞాన వికాసాలకు పునాదులన్నారు. పుస్తక పఠనానికి ఉన్నంత ప్రాధాన్యత దేనికీ లేదన్నారు. అలాంటి పుస్తక పఠనానికి మార్గం సుగమం చేసేవి గ్రంథాలయాలన్నారు. వీటిని విజ్ఞాన కేంద్రాలుగా కూడా పిలుస్తుంటారని, ప్రతి పోటీ పరీక్షకు తర్ఫీదు అయ్యేందుకు గ్రంథాలయంలో తగిన పుస్తకాలు లభ్యమవుతాయన్నారు. సభాధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ప్రజా కళావేదిక అధ్యక్షులు అరవ జయపాల్ మాట్లాడుతూ, విద్యార్థులే దేశ సంపదన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ఈ ప్రభుత్వం ఎంతో ఖర్చు



చేస్తుందన్నారు. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే భాండాగారాలన్నారు. గ్రంథాలయాలు ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దే సరస్వతీ నిలయాలన్నారు. ఇక్కడ విజ్ఞానాన్ని పెంపొందింపజేసుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. తదనంతరం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా యం.ఆర్ పల్లి, కృష్ణ రెడ్డి చైతన్య, భాష్యం హై స్కూల్, జి.యస్.ఆర్. మాగ్నెట్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసచన, చిత్రలేఖనం, పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ప్రజా కళావేదిక వ్యవస్థాపకులు అరవ జయపాల్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, ఇంపాక్ట్ క్లబ్ రీజనల్ ప్రెసిడెంట్ తహసున్నిస బేగం, కవి డా. సోము ఉమాపతి, క్రిష్ణా రెడ్డి చైతన్య, హైస్కూల్ విద్యార్థిని విధ్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది జీవన్ గోవిందరాజులు, విశ్వప్రసాద్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర సీఎం పడ్నవీస్ కు ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్లిపల్లె రఘునాథ్ రెడ్డి







- సత్యసాయి బాబా ఆశీస్సులు దేశ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నా..
- మహారాష్ట్ర సీఎం పడ్నవీస్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి నవంబర్ 21 :** పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలకు ముఖ్య అతిథిగా శుక్రవారం మహారాష్ట్ర సీఎం పడ్నవీస్ పుట్టపర్తికి చేశారు. మహారాష్ట్ర సీఎంకు శ్రీనివాస విశ్రాంతి భవనంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. మహారాష్ట్ర సీఎం కు వారు సత్య సాయి బాబా చిత్రపటాన్ని బహూకరించి శాలువ కప్పి సన్మానించారు. సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకల సందర్భంగా ఈరోజు ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాల్ లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యువ సమ్మేళన సదస్సుకు హాజరైన మహారాష్ట్ర సీఎం పడ్నవీస్ కు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా ఉన్నతాధికారులు టిడిపి బిజెపి జనసేన ప్రతినిధులు పలికారు. అనంతరం ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహా సమాధిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి పడనవీస్ తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు ఆర్జె రత్నాకర్, చక్రపాణి ,నిమిష్ పాండే , బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి లు దర్శించుకున్నారు. బాబా వేడుకలకు పుట్టపర్తికి విచ్చేయడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని మహారాష్ట్ర సీఎం పడ్నవీస్ ఈ సందర్భంగా అన్నారు. మానవాళికి బాబా చేసిన సేవలు ఎంతో అమోఘం అని కొనియాడారు. సత్యసాయి బాబా ఆశీస్సులు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి తోపాటు స్థానిక సత్యసాయి భక్తులు సామకోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ' ఇంటర్‌స్కూల్ క్రీడలను ప్రారంభించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్






**అంకుశం ప్రతినిధినంద్యాల (నవంబర్ 21:** నంద్యాలలోని స్థానిక సెయింజోసెఫ్ పాఠశాల ఆవరణలో రెండు రోజులపాటు జరిగే 'రీజినల్ స్పోర్ట్స్ కల్చరల్ ఫెస్ట్' శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని, సాంస్కృతిక ప్రతిభను వెలికితీసేందుకు ఉద్దేశించిన ఈ ఫెస్ట్ నవంబర్ 21, 22 తేదీలలో నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై, ఇంటర్‌స్కూల్ క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ప్రాంతీయ స్థాయిలో వివిధ పాఠశాలల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. ఈ రెండు రోజుల్లో ఇంటర్‌స్కూల్ స్పోర్ట్స్ (క్రీడలు) మరియు డ్యాన్స్ కాంపిటీషన్ (నృత్య పోటీలు) నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ క్రీడలు మరియు కళల పట్ల విద్యార్థులను ప్రోత్సహించడం, వారి శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయన ట్రోఫీలు, పతకాలు మరియు ప్రశంసా పత్రాలు బహుకరించారు.

# జడ్పీ హైస్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- విద్యార్థులకు సరైన వసతులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- జడ్పీహెచ్ఎస్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రం
- హెడ్మాస్టర్ కు, ఎంఈఓ కు సోకాస్ నోటీస్ జారీ
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**అంకుశం ప్రతినిధి నంద్యాల, నవంబర్ 21:** నంద్యాల పట్టణంలోని నందమూరినగర్ లో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాల పరిసర ప్రాంతాలను కలియతిరిగి అక్కడి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంతో ప్రధానోపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు, విద్యార్థినులకు ప్రత్యేక మరుగుదొడ్లు ఉన్నప్పటికీ విద్యార్థుల మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని దీంతో విద్యార్థులు బహుర్భూమికి బయటికి వెళ్తున్నామని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు గత మూడు రోజుల నుంచి గుడ్లు ఇవ్వలేదు. జిల్లా పరిషత్ హైస్కూల్ తరగతి గదులు, హైస్కూల్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ స్వయంగా కలియతిరిగి అక్కడి సమస్యలు గుర్తించారు. పాఠశాల



పరిసర ప్రాంతాలు చాలా అపరిశుభ్రంగా ఉండడంతో ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ వెంటనే హెడ్మాస్టర్ కు, ఎంఈఓ కు సో కాజ్ నోటీస్ జారీ చేయాలని డీఈఓకు సూచించారు.

## 'సందా రాఘవ 'కు చేనేత ప్రముఖుల సన్మానం!

**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 21:** టీడీపీ యువనేత ధర్మవరం చేనేత ప్రముఖులు సందా రాఘవ ను స్థానిక చేనేత వర్గీయులు, పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. సందా రాఘవ సేవా కార్యక్రమాలు చేస్తూ చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తూ పలువురు మన్ననలు అందుకున్నారు. టీడీపీ పార్టీ కోసం అంకిత భావం తో సేవలు అందిస్తున్నారు. కొత్త పేట టీడీపీ యువ నేత అభిమానుల సమక్షంలో ఘనంగా తన పుట్టినరోజు జరుపుకున్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన వారు అందరికీ సందా రాఘవ తన కృతజ్ఞతలు తెలియజేసారు.



## రామవరం గ్రామదేవత బాపనమ్మ తల్లిని దర్శించిన "ధర్మో రక్షితి రక్షితః" సినిమా టీమ్

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 21:** ధర్మో రక్షితి రక్షితః సినిమా యూనిట్ టీం శుక్రవారం రామవరం గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ బాపనమ్మ తల్లి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకులు కట్టా శ్రీకర ప్రసాద్, కన్నడ నటి చైత్రా శివన్న, చిత్ర నిర్మాతల్లో ఒకరైన ప్రసాద్ తదితరులు అమ్మవారి దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ తరఫున సబ్బెళ్ళ శ్రీనివాస రెడ్డి(బొచ్చు శ్రీను), సబ్బెళ్ళ తిరపారెడ్డిలు స్వాగతం పలికితీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కట్టా శ్రీకర్ ప్రసాద్ మాట్లాడుతూ రామవరం గ్రామ దేవత బాపనమ్మ తల్లి వారి దర్శించుకుంటే మంచి జరుగుతుందని సన్నితుల ద్వారా విని ఈరోజు దర్శించుకున్నామని, "ధర్మో రక్షితి రక్షితః" చిత్రం లోజగపతిబాబు, రావు రమేష్, బ్రహ్మాజీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారని ఈ చిత్రం చివరి షెడ్యూల్‌ను ఈ నెలలో పూర్తి చేసి, జనవరి-ఫిబ్రవరిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమల్లిడి సురేంద్ర రెడ్డి, కొండపల్లి సత్యనారాయణ, సబ్బెళ్ల తిరపారెడ్డి, కర్రి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ూ





## రోడ్డు ప్రమాద బాధితులకు అనంత వెంకటరామిరెడ్డి పరామర్శ





**అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 21 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరం లో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన యువకులనుఅనంతపురంలోని సర్వజనాస్పత్రి ఎదురుగా ఉన్న లిడాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫ్లై ఓవర్‌పై గురువారం రాత్రి టీడీపీ నాయకుల కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు యువకులు పరామర్శించారు. ప్రభుత్వ సర్వజన్పాత్రిలో చికిత్స పొందుతున్న పాతూరుకు చెందిన బాషా, ఆజాద్ నగర్‌కు చెందిన ఇబ్రహీంఆస్పత్రిలో బాధితులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, డ్యూటీ డాక్టర్లతో ఆరా తీసిన మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన.. కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపిన అనంత వెంకట్రామిరెడ్డి బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చిన అనంత వెంకటరామిరెడ్డిరోడ్డు ప్రమాద ఘటనపై సీఐ వెంకటేష్ నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడిన అనంత.. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరిన అనంత వెంకటరామిరెడ్డి

## మాజీ మంత్రి సాకే శైలజనాథ్ కు మాతృ వియోగం

- అనారోగ్యంతో తల్లి గంగమ్మ కన్నుమూత

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 21:** మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాతృమూర్తి సాకే గంగమ్మ (85) అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న శివరామకృష్ణ, అడ్వకేట్ హైకోర్టు, వ్యవస్థాపక అధ్యక్షులు బహుజన చైతన్య వేదిక మరియు రాజగోపాల్ చములూరు యాసి సంక్షేమ సంఘం, దాస్ గాని పల్లి కుల్లాయప్ప ఎస్సీ జన సంఘం, పోస్టల్ డిపార్ట్మెంట్ పుట్టపర్తి తిరుపాల్ అనంతపురం లోని వారి నివాసానికి చేరుకుని గంగమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకతప్తులైన వారి కుటుంబసభ్యులకు
తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.లి



## కేశవరం గ్రామంలో ఎస్.సి పేట ఏరియాలలో ఎమ్మెల్యే వేగుళ్ళ పర్యటన

- సి.సి రోడ్లు నిర్మాణం నకు ప్రతిపాదనలు తయారు చెయ్యాలని అధికారులకు ఆదేశాలు





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 21:** మండపేట మండలం, కేశవరం గ్రామంలో ఉన్న ఎస్.సి ఏరియాలలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పర్యటించారు. రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ, కూటమి నాయకులు, అధికారులతో కలసి ఆయన అన్ని వీధులను సందర్శించారు. ఈ సంధర్భంగా సదరు ఏరియాలలో రోడ్లు అన్నీ పాడైపోయినందున ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు సుమారు రూ.1.45 కోట్లతో సి.సి రోడ్లు నిర్మాణం నకు ప్రతిపాదనలు తయారు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మండపేట మండల అధ్యక్షులు కర్రి తాతరావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు ఉండమట్ల సురేష్, ఎంపిపి ఉండమట్ల వాసు, ఎంపిటిసి చంద్రమళ్ళ పోతురాజు, ఉండమట్ల తాతాజి, ఉండమట్ల శ్రీనివాస్, దాసరి సుబ్బారావు, గారపాటి శ్రీనివాసరావు, ఆళ్ళ రాజు, పోసుపో వినోద్, కొత్తపల్లి చరణ్, తొర్లపాటి ప్రసాద్, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి







- ఎమ్మెల్యే పరిటాల సునీత
- రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం
- ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సునీత
- విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 21:** గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతున్నదని పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని అయినా ప్రతిపక్ష పార్టీ తప్పుడు ప్రచారాలను చేస్తుందని కార్యకర్తలు నాయకులు ఎప్పటికప్పుడు వారి అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత అన్నారు

ప్రజల్లో వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది కాబట్టే.. తమ గ్రాఫ్ పడిందని ప్రచారం చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండలానికి సంబంధించిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా రోడ్లు, సాగునీరు, తాగునీరు, భూ సమస్యలు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు, దారి సమస్యలపై అర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే సునీత ప్రతి ఒక్కరితో మాట్లాడి.. వారి సమస్యకు పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడే పరిష్కారం చూపించారు. పీఏబీఆర్ కాలువ నుంచి చియ్యేడు చెరువుకు నీరు ఇవ్వాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. కక్కలపల్లి, రాచానపల్లి, ఇంద్రజిత్ నగర్, సోమలదొడ్డి, సదాశివ కాలనీలో 600 కుటుంబాల వారికి ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతపురం రూరల్ ఎంఆర్ఓ కార్యాలయాన్ని గతంలో టవర్ క్లాక్ సమీపంలో ఉన్న ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గం రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు మధ్యలో విద్యుత్ లైన్ లు చాలా క్రిందికి వేలాడుతున్నాయని.. దీనివల్ల స్కూల్ బస్సులకు, వాహనాలకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. విద్యారణ్య నగర్ లో సుమారు 380 కుటుంబాలు నివసించే చోట ఇళ్ల పైభాగాన విద్యుత్తు లైన్లు ఉండడంతో ఇప్పటికే 15మంది వరకు మరణించారన్నారు. అయితే రూరల్ మండలంలో విద్యుత్ శాఖ ఏఈ పని తీరుపై ఎమ్మెల్యే సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏసమస్య చెప్పిన సరిగా స్పందించడం లేదన్నారు. ఎస్.కె.యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మినిమం స్కేల్ ఉద్యోగులకు 4వేల రూపాయలు జీతం పెంచే విషయం పై విజ్ఞప్తి చేశారు. ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, బాలలపై వేధింపులు, అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు వంటి కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలను, రైతులను అధికారులు తమ చుట్టూ తిప్పుకోవద్దన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎక్కువ శాతం సమస్యలు స్థానికంగానే పరిష్కారమవుతాయన్నారు. ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలున్నాయని.. వీటిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అన్నదమ్ములు, రహదారి సమస్యలు వంటి వాటి మీద గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలపై ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయని.. ఇప్పటికే సర్వే కూడా పూర్తి చేశారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాల కారణంగానే కాస్త ఆలస్యమవుతోందన్నారు. ప్రతి నిత్యం తాము అధికారులకంటే ఎక్కువగా ప్రజల మధ్య ఉంటున్నామన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని..గతంలో వైసీపీ నాయకులు ఏ రోజైనా ఇలా ప్రజల మధ్యకు వచ్చారా అని నిలదీశారు. వారి గ్రాఫ్ ఇప్పటికే ప్రజలు తుడిపేశారని.. రానున్న రోజుల్లో ఆ పార్టీ మనుగడే కష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## షష్ఠి మహోత్సవం" సందర్బంగా భక్తులకు భద్రత చర్యలు, వసతుల కల్పన,ఏర్పాట్లు సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 21:** ప్రసిద్ధ బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి "షష్ఠి మహోత్సవం" సందర్భంగా భద్రత చర్యలు,భక్తులకు వసతుల కల్పన,ఏర్పాట్లు గురించి అధికారులు, కూటమి నాయకులతో సమీక్షనిర్వహించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిక్కవోలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి అనేది ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం. అనేక ప్రదేశాల నుంచి ఇక్కడికి భక్తులు రావడం జరుగుతా ఉంటుంది.ముఖ్యంగా ఇప్పుడు 1100 సంవత్సరాల క్రితం చాళుక్యుల కాలం నుంచి ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది.ముఖ్యంగా దీనిలో సంతానం లేనటువంటి వారు కూడా ఇక్కడ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆరాధిస్తే సంతానం కలుగుతుందని ఒక ఉద్దేశంతో కూడా ప్రతి మంగళవారం పెద్ద ఎత్తున భక్తులు రావడం జరుగుతుంది . ప్రధానంగా ప్రాచీనమైన ఆలయం కావడం వల్ల ఆలయ ప్రాంతం ఇరుకుగా ఉండటం దాని వలన ఆ రోజు ఏదైతే షష్టి రోజున దాదాపు రెండు లక్షల మంది ఇక్కడికి రావడం జరిగే నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేసుకుని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అందరం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే అందరం జిల్లా స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకున్నాము.అదేవిధంగా ఈరోజు మనమందరం కూడా స్థానికంగా జరుగుతున్న ఈ ఏర్పాట్లు సమీక్షించుకోవడం కోసం ఇక్కడ ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆరోజు ఇక్కడ ఉన్న కార్యకర్తలందరికీ విజ్ఞప్తి చేసేది ఏంటంటే మీ మీ బంధువులు వచ్చారని మనం ఆలయంలోనికి తీసుకువెళ్లి ప్రత్యేకమైన దర్శనం చేయించుకోవాలి అనే తాపత్రయం కన్నా ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆ రోజు,మరుసటి రోజు కూడా మనమందరం ఒక మాట మీద పనిచేయాల్సిందిగా అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మీరు ఎక్కడ ఇటువంటి అవాంఛనీయాలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గాని,రెవెన్యూ యంత్రాంగం గాని ,పంచాయతీ శాఖ అధికారులు గాని ఎంత అప్రమత్తంగా ఉంటున్నారో మన కూటమి నాయకులు అందరూ కూడా అంతే అప్రమత్తంగా ఉండి,ఎటువంటి అవాంఛనీయ సంఘటన ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మీ అందరూ కూడా శ్రద్ధ వహించాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.గతానికి ఈ సంవత్సరానికి భిన్నమైన వాతావరణం ఏంటంటే గతంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయాలి అంటే చార్జెస్ పే చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడైతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ఏర్పాటు జరిగిందో పెద్ద ఎత్తున మహిళలు ఇక్కడికి రావడం కూడా ఆసక్తి చూపిస్తారు. ఇటీవల కాలంలో చూస్తుంటే ప్రతి ఆలయానికి మహిళా భక్తులు సంఖ్య పెరిగింది ఆ నేపథ్యంలో రేపు జరగబోయే సృష్టి మహోత్సవాలకు రెండు మూడు రోజులపాటు ఆలయాలకి పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది దానిని దృష్టిలో పెట్టుకుని దానికి తగిన ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉంది. మహిళలే ఎక్కువ సంఖ్యలో వస్తారు కాబట్టి మహిళా పోలీస్ కాని మిగిలిన శాఖలలో సిబ్బంది లో మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉండాలి. అదేవిధంగా కూటమి నుంచి నియోజకవర్గంలో నాలుగు మండలంలో ఉన్న మహిళా శక్తి ని ఉపయోగించుకుని మహిళలను నియంత్రించుకోవడం కోసం ప్రత్యేకమైన శ్రద్ధ వహించాల్సిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాము.ముఖ్యంగా మన మార్కెట్ కమిటీ చైర్మన్ కూడా ఒక మహిళ ఆవిడ ఆధ్వర్యంలో మహిళా టీం అంతటినీ ఎక్కడ ఉపయోగించుకుని వారి ద్వారా కూడా రద్దీ నీ నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేస్తూ,వారి సూచనలు సలహాలను అందించినట్లయితే పురుషులు మహిళలతో ఏదైనా దురుసుగా ప్రవర్తిస్తే ఇబ్బందికరంగా ఉంటుంది. కాబట్టి మహిళలను కూడా ఈ కార్యక్రమంలో వినియోగించుకునే విధంగా అందర్నీ చర్యలు తీసుకోవాల్సిన కోరుతా ఉన్నాను. ఇందువలన అంటే ఈసారి ఏ టెంపుల్ చూసినా మహిళలు చాలా ఎక్కువగా ఉంటున్నారు. కార్తీక మాసంలో టెంపుల్ టూరిజం వలన పెద్ద ఎత్తున పెరిగే అవకాశం కూడా ఉంది. ఇటువంటి నేపథ్యంలో మీ అందరూ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి,ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి చక్కటి పేరు బిక్కవోలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవం జరిగిందనేది రాష్ట్రవ్యాప్తంగ, దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి రావడం ద్వారా ఈ ఆలయ ప్రాతినిధ్యం ప్రతి ఒక్కరు తెలుసుకునే విధంగా ఆలయం విశిష్టతను పెంచే విధంగా మీ అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా సవినయంగా కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల తహసీల్దార్, ఎంపీడీఓ,మండల స్థాయి అధికారులు,బిక్కవోలు మండల, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'మీ డబ్బు... మీ హక్కు' పై అవగాహన

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అంకుశం న్యూస్అనంతపురము, నవంబర్21:** అనంతపురము జిల్లాలో క్లెయిమ్ చేసుకోని సొమ్ము బ్యాంకుల్లో నిలిచిపోయిన వారికి ఈ సొమ్మును సరైన డిపాజిటర్లకు లేదా వారి చట్టపరమైన వారసులకు తిరిగి అందించే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం మీ డబ్బు... మీ హక్కు అనే విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ తెలిపారు. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 4.87 లక్షల క్లెయిమ్ కాని ఖాతాలు ఉన్నాయని తెలిపారు. వీటిలో నిల్వ ఉన్న మొత్తం విలువ సుమారు రూ.107.65 కోట్లు అన్నారు. వీటిలో వ్యక్తిగత డిపాజిటర్ల ఖాతాలు రూ.86.74 కోట్లు, సంస్థాగత ఖాతాలు రూ.8.80 కోట్లు, ప్రభుత్వ ఖాతాలు రూ.12.1 కోట్లు ఉన్నాయన్నారు. క్లెయిమ్ కాని ఈ డిపాజిట్లను తిరిగి పొందేందుకు ప్రజలకు బ్యాంకులు సులభమైన మార్గాలను అందుబాటులో ఉంచాయన్నారు. క్లాక్ టవర్ సర్కిల్ వద్ద వున్న కెనరా బ్యాంకు నందు జరిగిన సమావేశానికి కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, కెనరా బ్యాంకు అనంతపురము మెయిన్ బ్రాంచ్ డిఎం హేమంత్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీహరి, అన్ని బ్యాంకు కోఆర్డినేటర్లు, ఇన్సురెన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కంభంపాటి హరిబాబు కుస్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.





**అంకుశం న్యూస్ పుట్టపర్తి నవంబర్ 21:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తికి విచ్చేసిన ఒడిస్సా గవర్నర్ కంభంపాటి డా .హరిబాబు కు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్ప గుచ్చం అందించి సత్యసాయి చిత్రపటాన్ని బహూకరించి శాలువాతో సన్మానించారు. బాబా వేడుకల సందర్భంగా శుక్రవారం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాల్లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యువ సమ్మేళన సదస్సులో పాల్గొనేందుకు విచ్చేశారు. అందులో భాగంగా పుట్టపర్తి శ్రీనివాస విశ్రాంతి భవనంలో ఉన్న గవర్నర్ కంభంపాటి డా.హరిబాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,బిజెపి నేత కేంద్ర యువ కేంద్ర కో ఆర్డినేటర్ సోమగుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ, టీడీపీ,బిజెపి జనసేన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కలిసిన రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ !



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 21:** రంగ రంగ వైభవంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా 100 జయంతి ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ని ధర్మవరం లోని రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ కలుసుకుని బాబా శత జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో సోమనాథ్ వజ్ర శివలింగం పురవీధుల్లో రథోత్సవం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 21:** అనపర్తి స్థానిక బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో సహస్ర శివలింగం ప్రముఖ జ్యోతిర్లింగమైన సోమనాథ్ వజ్ర శివలింగం రథోత్సవం ఘనంగా జరిగింది. తొలుత అనపర్తి శాసనసభ్యులు శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారిచే జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఊపి రథోత్సవం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ నేడు అనపర్తి చేరుకుంది. ఈ రథోత్సవంలో సుబ్రహ్మణ్యస్వామి మాలదారులు అయ్యప్ప మాలదారులు స్థానిక భక్తులు కలశములు జెండాలు చేతబట్టుకుని గ్రామంలో రథంతో ఓం నమశ్శివాయ అంటూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి బ్రహ్మకుమారిస్ ఇంచార్జ్ సుశీల కాకినాడ చెందిననాలుగు జిల్లాల ఇంచార్జ్ రజిని అక్కయ్య పాలకొల్లు ఇంచార్జ్ చక్రధర్ మీరా అక్కయ్య లక్ష్మీ అక్కయ్య తదితర బ్రహ్మకుమారిస్ కూటమికి నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఉండాలి

: పీఎం సూర్య ఘర్ పథకం పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించండి


: ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 21 :** – అవకాశం ఉన్న ప్రతి ఇంటి మీద పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కనిపించాలని మెప్మా అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా పీఎం సూర్య ఘర్, స్ట్రీట్ ఫుడ్స్, తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటి వరకు ఎంత మంది పీఎం సూర్య ఘర్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు, ఎంత మంది యూనిట్స్ ఏర్పాటు చేసుకున్నారన్నది ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో ప్రతి గృహ వినియోగదారునికి ఈ పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా దీనిపై అందిస్తున్న సబ్సిడీలు, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రాయితీల గురించి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ ద్వారా గృహానికి అవసరమైన విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీని వలన విద్యుత్ బిల్లులు పూర్తిగా తగ్గుతాయన్నారు. అదనపు వాట్ ల సామార్థ్యంతో ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ప్రభుత్వానికి విక్రయించవచ్చన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి కల్పించడానికి తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు మెప్మా, ఇతర సంస్థలు పెట్టుబడి, కంటైనర్లు, యంత్రాలు వంటి అవసరాలకు సహాయం చేయనున్నట్టు చెప్పారు. అనంతపురం నగరంలో ఈ క్యాంటీన్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికల గురించి చర్చించారు. వీధి వ్యాపారులకు ఆధునిక, సాంకేతికతతో కూడిన అంగళ్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ పథకం కింద లబ్ధిదారులను ఎంత మందిని ఎంపిక చేశారన్నది తెలుసుకున్నారు. పథకం యొక్క ప్రయోజాలను వారికి వివరించి.. లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు...

## తిరుచానూరులో వైభవంగా లక్ష్మీ కాసులహారం శోభాయాత్ర

- గజ, గరుడ వాహనాల్లో అమ్మవారికి అలంకరణ
- టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్





**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 21:** తిరుమల శ్రీవారి లక్ష్మీ కాసులహారం శోభాయాత్ర శుక్రవారం తిరుచానూరులో వైభవంగా జరిగింది. ముందుగా తిరుమల శ్రీవారి ఆలయం నుండి అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి లక్ష్మీ కాసులహారాన్ని తిరుచానూరులోని శిల్పారామం – పసుపుమండపం వద్దకు తీసుకొచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్రగా మాడ వీధుల గుండా ఆలయానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో మాట్లాడుతూ, శ్రీవారి ఆభరణాలలో లక్ష్మీ కాసులహారం అత్యంత ప్రధానమైందని, పౌర్ణమి గరుడసేవ సందర్భంగా ఈ హారాన్ని శ్రీ మలయప్పస్వామి వారికి అలంకరిస్తామని తెలిపారు. సాక్షాత్తు స్వామివారు ధరించే ఈ హారాన్ని గజవాహనం, గరుడవాహన సేవల సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. శుక్రవారం రాత్రి జరుగనున్న గజ వాహనానికి విస్తృతంగా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో జేఈఓ వి.వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.